సాక్షి
ప్రకాశం
మంగళవారం। 16। ఏప్రిల్। 2024



స్వామి కులకలం

కొండపి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయస్వామి కుల రాజకీయానికి తెరతీయడంపై మాదిగ సామాజిక వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

- 8లో..



ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. గిద్దలూరులో ఆయన పర్యటించారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
41/26

వాతావరణం

పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వేడిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

సొంతగూటికి అర్ధవీడు ఎంపీపీ



ఎంపీపీ వెంకట్రావుకు పార్టీ కండువా కప్పుతున్న చెవిరెడ్డి

కంభం: ఇటీవల టీడీపీలో చేరిన అర్ధవీడు ఎంపీపీ మేడూరి వెంకట్రావు సోమవారం తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో ఆయన వైఎస్సార్ సీపీలో చేరారు. వెంకట్రావుకు పార్టీ కండువా కప్పి చెవిరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకట్రావు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన గన్నేపల్లి మాజీ సర్పంచ్



క్రిష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన గన్నేపల్లి మాజీ సర్పంచ్

కంభం: అర్ధవీడు మండలం గన్నేపల్లి మాజీ సర్పంచ్ సయ్యద్ మౌలాలి టీడీపీని వీడి సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు క్రిష్ణమోహన్ రెడ్డి మాజీ సర్పంచ్‌కు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఫజుల్లా, షేక్ బాబు, ఇర్ఫాన్ పాల్గొన్నారు. కంభం పట్టణానికి చెందిన టీడీపీ యువ నాయకులు పబ్బతి రంగనాథ్, షేక్ ఖుద్దూస్ టీడీపీని వీడి ఎమ్మెల్యే సోదరుడు క్రిష్ణమోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.



సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతో బెంబేలెత్తుతోన్న టీడీపీ.. దండుపాళ్యం బ్యాచ్ కంటే దారుణంగా వ్యవహరిస్తోంది.
అధికార యంత్రాంగాన్ని లొంగదీసుకుని వైఎస్సార్ సీపీని నియంత్రించాలనే దుగ్ధతో పచ్చ మీడియాను అడ్డు పెట్టుకుని తప్పుడు రాతలతో అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తోంది. ఎన్నికల ప్రక్రియ సమీపిస్తున్న కొద్దీ పచ్చ దండు వికృత రాజకీయ క్రీడకు తెరతీసింది.
అసత్య కథనాలతో బదనాం చేస్తోంది. ఎన్నికల కమిషన్ ఆధీనంలో పనిచేసే ఉద్యోగ వ్యవస్థనే శాశించే స్థాయికి చేరింది.
ఉద్యోగులు, అధికారులు స్వేచ్ఛగా విధులు నిర్వహించకుండా ఫిర్యాదులతో లొంగదీసుకునేందుకు కుట్రలు పన్నుతోంది.
శాంతి భద్రతలను కాపాడే పోలీసుల మీద పార్టీ ముద్ర వేసి వేధింపులకు గురి చేస్తోంది.
నిరాధార ఆరోపణలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఇబ్బందులు పెడుతోంది.

- అధికారులను లొంగదీసుకునేందుకు ఎల్లో కూటమి కుట్రలు
- పచ్చమీడియాను అడ్డం పెట్టుకుని తప్పుడు రాతలతో బెదిరింపులు
- రిమ్స్ ఘటనను అడ్డుపెట్టుకొని వన్‌టౌన్ సీఐ లక్ష్మణ్‌ను టార్గెట్ చేసిన దామచర్ల అండ్‌కో
- మార్గదర్శి మేనేజర్ భార్య కేసులో సహకరించలేదన్న అక్కసుతో తాలూకా సీఐ భక్తవత్సలరెడ్డిపై దుష్ప్రచారం
- ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు బ్లాక్ మెయిల్
- ఎస్పీ బదిలీతో రెచ్చిపోతున్న పచ్చగ్యాంగ్

పచ్చ దండుపాళ్యం..

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ఎన్నికల కమిషన్ వ్యవస్థనే శాశించే స్థాయిలో జిల్లా టీడీపీ నేతల వ్యవహార శైలి ఉంది. రానున్న ఎన్నికల్లో ఉద్యోగులు, అధికారులను అడ్డగోలుగా టీడీపీకి సపోర్టు చేయాలనే విధంగా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెర తీసింది. తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటే ఒకలా.. లేదంటే రోజుకో రకంగా ఆరోపణలు చేస్తూ, ఎల్లో మీడియా వేదికగా అసత్య కథనాలు వండి వారుస్తోంది. తమ మాట వింటే సరి లేదంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరింపులకు దిగుతోంది. నగరంలో ఇటీవల సమతానగర్ వివాదాన్ని అడ్డం పెట్టుకుని పోలీస్ అధికారులపై ఒత్తిడి చేస్తోంది.

ఒంగోలు సమతానగర్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు శ్రీకావ్య పట్ల టీడీపీకి చెందిన నాయకులు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా పక్కా ప్లాన్ ప్రకారం ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకోవడం తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన దాడిలో ఒక గర్భిణితో పాటుగా పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు గాయపడ్డారు. చికిత్స కోసం జీజీహెచ్‌కు వెళ్లిన వారిని పరామర్శించిన బాలినేని ఇంటికి వెళ్లిపోయారు. అనంతరం జీజీహెచ్‌కు వచ్చిన దామచర్ల జనార్దన్ క్యాజువాలిటీలో చికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తల దగ్గరకు వెళ్లి మీ అంతు చూస్తానంటూ బెదిరింపులకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న బాలినేని తిరిగి జీజీహెచ్ దగ్గరకు వచ్చారు. సమాచారం తెలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. బాధిత కార్యకర్తలతో మాట్లాడేందుకు బాలినేని క్యాజువాలిటీలో వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల సూచనల మేరకు ఆయన వెనక్కి వచ్చేశారు. ఈ లోపు దామచర్ల జీజీహెచ్‌లో నక్కి ఉన్నట్లు తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు అతడిని బయటకు పంపించాలని నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు, బీఎస్‌ఎఫ్ బలగాలు భారీగా అక్కడకు చేరుకుని ఎలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఇదంతా జరుగుతున్న క్రమంలో అసలు ఘర్షణలకు కారణమైన దామచర్ల దొడ్డిదారిన పారిపోయాడు.

జీజీహెచ్ దగ్గర ముగ్గురు ఏఎస్పీల పర్యవేక్షణ

జీజీహెచ్ వద్ద పోలీసులు, బీఎస్‌ఎఫ్ బలగాలు నిర్వహించిన బందోబస్తును అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైం) శ్రీధర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, ఒంగోలు డీఎస్పీ వెంకటరెడ్డి పర్యవేక్షించారు. ముగ్గురు ఏఎస్పీలు, ఒక డీఎస్పీని వదిలిపెట్టి కేవలం వన్‌టౌన్ సీఐ లక్ష్మణ్‌ను టార్గెట్ చేస్తూ పచ్చ మీడియా వార్త వండి వార్చింది. జీజీహెచ్ వద్ద విధ్వంసం జరిగిందని, అల్లరి మూకలను కట్టడి చేయకుండా లక్ష్మణ్ స్వామి భక్తి ప్రదర్శించాడంటూ తప్పుడు కథనాన్ని ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విఫలయత్నం చేసింది. నిజానికి నలుగురు ఉన్నతాధికారులు అక్కడ ఉంటే ఒక సీఐగా వారి ఆదేశాలను పాటించడం మినహా చేయగలిగిందేమీ లేదు. ఆయన సొంతంగా ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం కూడా లేదు. ఈ వివాదంలో దామచర్ల, ఎల్లో మీడియా తీరుపై ప్రజలు ఈసడించుకుంటున్నారు.

లక్ష్మణే ఎందుకు టార్గెట్

లక్ష్మణ్ జిల్లాలో సీనియర్ పోలీసు అధికారిగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. ఆయన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అధికారి. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన లక్ష్మణ్‌ను బెదిరించడం ద్వారా తన దారికి తెచ్చుకునేందుకే దామచర్ల గ్యాంగ్ ఆయన్ను టార్గెట్ చేస్తున్నారని జనం చెప్పుకుంటున్నారు. ఒక వేళ జీజీహెచ్ దగ్గర ఘటనలో పోలీసులు వైఫల్యం చెందితే దానికి ముగ్గురు ఏఎస్పీలు, ఒంగోలు డీఎస్పీలే కారణమవుతారు కానీ కింది స్థాయి అధికారి ఎలా కారణం అవుతాడని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశ పూర్వకంగానే అతనిని బదనాం చేస్తున్నారని దళిత నాయకులు, దళిత సంఘాలు మండిపడుతున్నాయి.

ఎస్పీ బదిలీతో రెచ్చిపోతున్న ఎల్లో గ్యాంగ్...

జిల్లా ఎస్పీగా తిరుపతి నుంచి బదిలీపై వచ్చిన పి.పరమేశ్వరరెడ్డి మీద తప్పుడు ఆరోపణతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఆయన మీద వేటు వేయడం తెలిసిందే. ఈ ఘటన తరువాత తెలుగుదేశం పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారు. ఏకంగా ఎస్పీనే బదిలీ చేయించాం... ఇక మీరెంత అంటూ కింది స్థాయి అధికారులను, దళిత, మైనారిటీ ఉద్యోగులను దబాయిస్తున్నారు. టీడీపీ ఆరాచకాలకు వంతపాడకపోతే మరుసటి రోజు ఎల్లో మీడియాలో వారి మీద తప్పుడు ఆరోపణలతో వార్తలను ప్రచురిస్తున్నారు. దాంతో జిల్లాలో ఉద్యోగులు ఎన్నికల విధులు నిర్వహించాలంటే భయపడిపోతున్నారు. ఈ తలనొప్పులు మాకెందుకులే అంటూ కొందరు ఉద్యోగులు అనారోగ్యం పేరుతో ఎన్నికల విధుల నుంచి తప్పించాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు.

ఎస్పీ ఆఫీసు ఎదుట ధర్నా సంగతేంటి...?

సమతానగర్ వ్యవహారంలో దొంగే దొంగ దొంగ అంటూ గావు కేకలు పెడుతున్న టీడీపీ ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం తెలిసిందే. ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన దామచర్ల ఎలాంటి అనుమతులు లేకుండా ర్యాలీగా వెళ్లడమే కాకుండా ఏకంగా ఎస్పీ కార్యాలయం ఎదుటే నానా హంగామా సృష్టించాడు. దీనిపై అధికారులు నోరు మెదపట్లేదు.

మార్గదర్శి మేనేజర్ భార్య చోరీ కేసులో సహకరించలేదనే

మార్గదర్శి మేనేజర్ భార్య చోరీ కేసులో తాలూకా సీఐ భక్తవత్సలరెడ్డి సహకరించలేదన్న కసితో ఎల్లో గ్యాంగ్ రగిలిపోతోంది. సంఘటన జరిగిన రోజు కేసు కట్టకుండా ఎల్లో మీడియా ఒత్తిడి తెచ్చినా నిందితులకు సహకరించలేదని ప్రచారం జరిగింది. ఒంగోలు మార్గదర్శి బ్రాంచిలో మేనేజర్‌గా పనిచేసే కె.నాగేశ్వరరావు భార్య నగరంలో ఒక దొంగల ముఠాను తయారు చేసింది. అపార్ట్‌మెంట్లు, శివారు ప్రాంతాల్లో ఒంటరిగా నివశించే మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతోంది. జిల్లాలోని దొనకొండ, పొదిలి, పెళ్లూరు, ఒంగోలు శివారులో ఆ ముఠా దొంగతనాలకు పాల్పడింది. అయితే ఒంగోలులోని ఒక బ్యూటీషియన్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన కేసు జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ కేసును నమోదు చేయకుండా సహకరించాలని ఈనాడు ద్వారా దామచర్ల జనార్దన్‌తో పాటుగా టీడీపీ నాయకులు సీఐ భక్తవత్సలరెడ్డి మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకొని వచ్చారు. కేసు నమోదు చేయకుండా రాజీ చేయాలని ప్రయత్నించారు. అయితే ఆయన వారికి లొంగలేదు. కేసు నమోదు చేయడమే కాకుండా చార్జిషీటు దాఖలు చేశారు. తమకు సహకరించకుండా కేసు నమోదు చేశారన్న కసితో ఉన్న ఎల్లో మీడియా ఇప్పుడు ఆయన మీద నిరాధార ఆరోపణలు చేస్తోంది.

మీలో ఒకడిగా పనిచేస్తా..



కంభంలో ప్రజలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి, పక్కన ఎమ్మెల్యేలు కేపీ, అన్నా



కంభం సభలో హాజరైన ప్రజలు

- పార్లమెంటు సభ్యుడిలా కాకుండా మీ గ్రామ సభ్యుడిగా పనిచేస్తా
- ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- 36 ఏళ్లుగా వైఎస్సార్ కుటుంబంతోనే ఉన్నా
- ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి
- చెవిరెడ్డికి కంభంలో ఘనస్వాగతం పలికిన నాయకులు
- జగన్‌పై జరిగిన దాడికి చంద్రబాబు క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్యే కేపీ

కంభం: పార్లమెంటు సభ్యుడిలా కాకుండా మీలో ఒకడిగా మీ గ్రామ సభ్యుడిగా మీలో కలిసిపోయి నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తానని ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. స్థానిక వైజంక్షన్‌లో సోమవారం కంభం, అర్ధవీడు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డితో పాటు గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్రేన్ తో భారీ గజమాలతో స్థానిక నాయకులు అతిథులను సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డికి కడప తర్వాత అత్యంత ఇష్టమైన పార్లమెంట్ స్థానానికి తనను పంపించడం సంతోషంగా ఉందన్నారు. 36 ఏళ్లుగా వేరే పార్టీ తెలియదని, వేరే నాయకత్వం తెలియదని మీలాగే ఒక కార్యకర్తలాగే కష్టపడి పనిచేసుకుంటూ వస్తున్నానన్నారు. నేను ఐదేళ్లకొకసారి పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. ఎంపీ పదవి ప్రజలకు ఉపయోగపడాలన్నదే తన ఉద్దేశమని వ్యాపారాలకు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకోనని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజీపడనని, ఎక్కువ శాతం నిధులు ఈ ప్రాంతానికి తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి అందరినీ కలుస్తూ వారి సమస్యలను తెలుసుకొని గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.



సభలో మాట్లాడుతున్న చెవిరెడ్డి

నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఇంటికి వెళ్లినా మీ పార్టీ ఏం చేసిందని మనల్ని ప్రశ్నించే వ్యక్తులు ఏ ఒక్కరూ లేరన్నారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా సేవ చేసిన ఏకైక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ రోజు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు ఎవరి దగ్గరా, ఏ అధికారి దగ్గర బతిమాలాల్సిన అవసరం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. జగన్ పై జరిగిన దాడి గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, ఇలాంటి దాడులకు టీడీపీ నాయకులు పాల్పడం సరైన చర్య కాదన్నారు. అందుకు టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశం అభివృద్ధి కోసం వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే ఆయన తనయుడు దాన్ని జాతికి అంకితం చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేశారన్నారు. ఈనెల 19 న తాను వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్త అన్నావెంకట రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అబద్ధాలు చెప్పి మోసం చేసి ఎన్నికల తర్వాత ప్రజలను పక్కన బెట్టే మనస్తత్వం చంద్రబాబుదని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయడం, వెలగలపాయ లోయ నుంచి మండల కేంద్రమైన అర్ధవీడుకు వెళ్లేందుకు 70 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితులుండగా వెలగలపాయ నుంచి ఫారెస్టు మీదుగా రోడ్డును మంజూరు చేసి ఆ ప్రయాణాన్ని 7 కిలోమీటర్లుగా చేసి ఈ ప్రాంత అభివృద్ధి ప్రభుత్వం ఎంతో సహకరించిందన్నారు. కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు చేగిరెడ్డి లింగారెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కంభం, అర్ధవీడు ఎంపీపీలు చేగిరెడ్డి తులశమ్మ, వెంకట్రావు, అర్ధవీడు జెడ్పీటీసీ చెన్నువిజయ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వరరావు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, నారు మాధవరెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి, గొట్టిక రాజేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సిక్సర్ కొట్టేందుకు అవకాశమివ్వండి

- గొప్పగా అభివృద్ధి చేసి చూపిస్తా
- ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: ఆరోసారి ఎమ్మెల్యేగా గెలిచి సిక్సర్ కొట్టి ఒంగోలు నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కోరారు. నగరంలోని 21వ డివిజన్‌లో దేవుడు చెరువు పార్కు పక్కన, హౌసింగ్ బోర్డు కాలనీలో సోమవారం మన ఒంగోలు-మన వాసన్న ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ నగరంలో అండర్ డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి తనకు మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే నెల జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ప్రజలంతా ఓటేసి తన విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో అండర్ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.400 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేస్తున్నానన్నారు. ప్రస్తుతం ఒంగోలులో 23 వేల మంది పేదలకు ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చానని, మరో 4 వేల మందికి ఇళ్ల పట్టాలతో పాటు స్థలం కూడా సిద్ధంగా ఉందని అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా తాత్కాలికంగా పనులు ఆగాయని, ఎన్నికలు అయిన వెంటనే పట్టాలిచ్చి ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. పేదలకు పట్టాల పంపిణీకి టీడీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అధిగమించి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో మాట్లాడి స్థలం కొనుగోలు చేసి మరీ పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని బాలినేని వివరించారు. నగరంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు పూర్తిచేశామన్నారు. పార్కులు, రోడ్లు, కాలువలను మెరుగుపరిచామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తాను పనిచేశానని, ఆ విషయాన్ని మర్చిపోకుండా రాబోయే ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, 21వ డివిజన్ కార్పొరేటర్ యనమల నాగరాజు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర సురేష్‌బాబు, నాయకులు ఘంటా రామానాయుడు, గొర్రెపాటి శ్రీను, విస్సు యాదవ్, బైరెడ్డి అరుణ, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ బొప్పరాజు జ్యోతి, 31వ డివిజన్ కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు డాక్టర్ మాదాసి వెంకయ్య, ఎం.రవిచంద్ర, మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఇక రాజకీయ సమాధే

- మంత్రి మేరుగు నాగార్జున
- ఎంపీ నందిగం సురేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం



బైక్‌ర్యాలీలో ఎంపీ నందిగం సురేష్‌తో మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: రానున్న ఎన్నికలతో చంద్రబాబు రాజకీయ సమాధి అవుతాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. సోమవారం వారు మండలంలోని వెల్లంపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని చంద్రబాబు రాళ్లతో కొట్టాలని పిలుపునివ్వడం రాజకీయంగా అతని నీచత్వానికి పరాకాష్ట అన్నారు. చంద్రబాబు జీవిత చరిత్ర చూస్తే కుట్రలు, కుయుక్తులు, మోసం, వెన్నుపోటు వంటి పదాలు ఉంటాయని రాష్ట్ర రాజకీయాలకు పట్టిన గ్రహణం చంద్రబాబు అన్నారు. ఏదో ఒక విధంగా కుర్చీ ఎక్కాలన్న కుటిల బుద్ధితో పొత్తుల పేరుతో జనసేన, బీజేపీలతో పొత్తు పెట్టుకున్నా వారిని కూడా వంచించి తనకు అనుకూలంగా రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు. కేవలం 58 నెలల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సంక్షేమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఆయనకు పెరుగుతున్న గ్రాఫ్ చూసి ఓర్వలేని పరిస్థితుల్లో చంద్రబాబు ఆయనపై దాడికి ఉసిగొల్పారని అన్నారు. ముఖ్యమంత్రి పై రాయి విసిరిన కేసులో చంద్రబాబును ఏ1 ముద్దాయిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ ప్రజల మధ్య తిరుగుతూ వారి బాగోగులు చూస్తున్న సీఎం జగన్‌కు హాని చేయడం చంద్రబాబు తన గొయ్యి తాను తవ్వుకున్నట్లే అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు గోరీ కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం తీవ్రగాయమైనా లెక్క చేయకుండా సీఎం మళ్లీ ప్రజల్లోకి వెళ్లారని చెప్పారు. ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ఓటును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా వెల్లంపల్లి వైఎస్ఆర్ సీపీ యూత్ సభ్యులు భారీగా మోటర్‌బైక్ ర్యాలీ నిర్వహించి మంత్రి మేరుగు నాగార్జునకు, ఎంపీ నందిగం సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు విజయం చేకూరాలని ముస్లింలు దువా చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యేగా మేరుగు నాగార్జున, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్ తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, మోరబోయిన సంజీవరావు గుడ్డపాతల రవి, తేళ్ల పుల్లారావు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, బెజవాడ రాము, పోతినేని శ్రీనివాసరావు, మేకల కృష్ణారెడ్డి లింగా రామకృష్ణారెడ్డి, బొమ్మల దేవదాసు, మేరుగ పద్మ, పైనం ప్రభాకర్, రాయపాటి రమేష్ , దుడ్డు వినోద్, అన్వేష్, మాజీ ఎంపీపీ నారా విజయలక్ష్మి, శ్రీకాంత్, అశోక్ రెడ్డి, గ్రామ నాయకులు నలమలపు సుబ్బారెడ్డి, పిచ్చిరాజు, జయమ్మ, హరిబాబు, కృష్ణారెడ్డి, వెల్లంపల్లి వైఎస్ఆర్ సీపీ యూత్ సభ్యులు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు బాలినేని, చెవిరెడ్డి పరామర్శ

ఒంగోలు సబర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి కుటుంబ సభ్యులు, వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా కేసరపల్లిలో సీఎం రాత్రి బసచేసిన ప్రాంతానికి సోమవారం చేరుకున్నారు. బాలినేనితో పాటు ఆయన సతీమణి శచీదేవి, కుమారుడు ప్రణీత్ రెడ్డి, కోడలు శ్రీ కావ్య కూడా ఉన్నారు. సీఎం వైఎస్ జగన్.. బాలినేనితో పాటు ఆయన కుటుంబ సభ్యులతో కొంతసేపు ఆప్యాయంగా మాట్లాడారు. ఇటీవల ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ సమతా నగర్‌లో శ్రీ కావ్య ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు, సానుభూతిపరులు చేసిన దాడి, ప్రచారాన్ని అడ్డుకున్న వైనం గురించి కూడా బాలినేనితో పాటు శ్రీ కావ్యతో మాట్లాడారు. సీఎం జగన్ గాయం తీవ్రత గురించి, దాడి జరిగినప్పుడు ఎదురైన పరిస్థితులను చెవిరెడ్డి భాస్కరరెడ్డి అడిగి తెలుసుకున్నారు.

క్లుప్తంగా

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



మృతుడు వెంకటేశ్వరరెడ్డి

తర్లుపాడు: బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని నాగేళ్లముడుపు వద్ద జరిగింది. మార్కాపురం మండలం మిట్టమీదిపల్లి గ్రామానికి చెందిన కంది వెంకటేశ్వరరెడ్డి (47) ఆదివారం ఫతేపురం గ్రామంలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరయ్యాడు. తిరిగి స్వగ్రామం బయలుదేరాడు. మార్గం మధ్యలో గొల్లపల్లి ఓవర్‌హెడ్ ట్యాంకు సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కొంత దూరంలో పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం ఉదయం గ్రామస్తులు మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న తర్లుపాడు ఎస్సై సుధాకర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



దిగువమెట్ట చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ

గిద్దలూరు రూరల్: ఎన్నికల సమయంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గరుడ సుమీత్ సునీల్ అన్నారు. మండలంలోని దిగువమెట్ట ఫారెస్ట్ చెక్‌పోస్టును సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల నుంచి వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలన్నారు. ఎన్నికల సమయంలో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. అందరి వాహనాలు తప్పనిసరిగా తనిఖీ చేసి పంపాల్సి ఉంటుందన్నారు. చెక్‌పోస్టుల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో బాధ్యతగా పూర్తిస్థాయిలో సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా గిద్దలూరు పోలీసుస్టేషన్‌ను సందర్శించి కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ బాలసుందరావు, సీఐలు వైవీ సోమయ్య, దాసరి ప్రసాద్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

రైల్వేస్టేషన్‌లో రూ.6.17 లక్షలు స్వాధీనం

ఒంగోలు సబర్బన్: ఒంగోలు రైల్వేస్టేషన్‌లో వ్యక్తి వద్ద నుంచి జీఆర్పీ పోలీసులు రూ.6,17,700 స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ సీఐ ఎస్.శ్రీకాంత్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జీఆర్పీ డీఎస్పీ సీ.విజయభాస్కర్ నేతృత్వంలో రైల్వేస్టేషన్‌లో సోమవారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టామన్నారు. తనిఖీల్లో రైలు ఎక్కుతున్న బాపట్లకు చెందిన కలువ రామకృష్ణపై అనుమానంతో బ్యాగ్ తనిఖీ చేయగా రూ.6,17,700 నగదు లభ్యమైందన్నారు. నగదుకు సంబంధించిన ఆధారాలు చూపించకపోవడంతో నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు మారుబోయిన మురళి, ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.



పట్టుబడిన నగదుతో జీఆర్పీ సీఐ శ్రీకాంత్‌బాబు, కానిస్టేబుళ్లు

స్వామి కులకలం

తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కులాల మధ్య చిచ్చుపెట్టడం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకే చెల్లుతుంది. ఆయన శిష్యబృందం కూడా అదే దారిలో పయనిస్తోంది. నాలుగు దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా టీడీపీ కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి ఒక దుష్ట సంప్రదాయానికి తెరతీశారు. టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ సమ్మేళనం పలు విమర్శలకు తావిస్తోంది.



- దుష్ట సంప్రదాయానికి తెరలేపిన కొండపి టీడీపీ ఎమ్మెల్యే స్వామి
- మాదిగ ఆత్మీయ సమావేశాలంటూ విభజన రాజకీయాలు
- ఆత్మీయ సమావేశానికి నామమాత్రంగా హాజరైన మాదిగలు
- ఎమ్మెల్యే స్వామిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మాదిగ సామాజికవర్గం

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: కొండపి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా టీడీపీ ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి దుష్ట కుల రాజకీయానికి తెరలేపడంపై నియోజకవర్గంలోని మాదిగ సామాజికవర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. జరుగుమల్లి మండలం వావిలేటిపాడు వద్ద ఇటీవల టీడీపీ ఆధ్వర్యంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కొండపి నియోజకవర్గంలో టీడీపీ ఆవిర్భవించిన 40 సంవత్సరాల నుంచి ఏ రోజూ ఈ విధంగా కుల రాజకీయాలు చేయలేదు. కానీ, దళితులైన మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టే విధంగా మాదిగ ఆత్మీయ సమావేశం పెట్టి సరికొత్త కుటిల రాజకీయానికి ఎమ్మెల్యే స్వామి తెర తీయడంపై మాదిగ సామాజికవర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నియోజకవర్గంలో ఇప్పటివరకు మాదిగలను పట్టించుకోని ఎమ్మెల్యే స్వామి.. వైఎస్సార్ సీపీ తరఫున కొండపి నుంచి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పోటీ చేస్తుండటంతో మాల, మాదిగ అంటూ కుల ప్రస్తావన తెస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అందులో భాగంగానే మాదిగల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారని అంటున్నారు. ఇటీవల మంత్రి సురేష్ మాల, మాదిగ అని వేరు చేయకుండా సింగరాయకొండలో దళితుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి మాల, మాదిగలు తనకు రెండు కళ్ల లాంటివారని స్పష్టం చేశారు. టీడీపీకి మాదిగలు దూరమవుతున్నారని, అందుకు ఆ పార్టీ అవలంబిస్తున్న విధానాలే కారణమని అన్నారు. మాదిగల మనుగడను, ఆత్మగౌరవాన్ని కాపాడటానికి కొండపి నియోజకవర్గానికి మంత్రి సురేష్ వచ్చారని భావిస్తున్నామని మాదిగలు కూడా అంటున్నారు. కొండపికి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా మంత్రి సురేష్ వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని గమనించి మాదిగ సామాజికవర్గం టీడీపీకి దూరం అవడాన్ని గమనించిన ఎమ్మెల్యే స్వామి.. ప్రస్తుతం దుష్ట కుల రాజకీయానికి తెరలేపారని మాదిగ సామాజికవర్గం ఆరోపిస్తోంది. ఇన్నాళ్లు మాదిగ సామాజికవర్గాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే స్వామి.. గత పదిహేను సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడూ మాదిగల అభివృద్ధికి చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ఇప్పటివరకు సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించని ఏకైక ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారా అంటే.. అది ఎమ్మెల్యే స్వామి అని మాదిగలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అదే సమయంలో మంత్రి సురేష్ నియోజకవర్గంలో బాధ్యతలు స్వీకరించిన వెంటనే సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారని మాదిగలు గుర్తుచేస్తున్నారు. కొండపిలో మంత్రి సురేష్ పోటీ చేస్తుండటంతో ప్రస్తుతం మాదిగలపై టీడీపీ కల్లబొల్లి ప్రేమ ఒలకబోస్తోందని, ఇదే ప్రేమ మొదటి నుంచి చూపించి ఉంటే మాదిగలు టీడీపీకి దూరమయ్యే పరిస్థితి ఉండేది కాదని విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా ఎన్నికలు దగ్గరపడుతున్న దున టీడీపీకి మాదిగలు గుర్తుకురావడం బాధగా ఉందని మాదిగ సామాజికవర్గం వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ నాయకులు ఓట్ల కోసం ఎన్ని ఆత్మీయ సమావేశాలు పెట్టినా నమ్మే పరిస్థితిలో లేమని మాదిగలు తెలియజేస్తున్నారు. కొండపి నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది మాదిగ సామాజికవర్గం వారు ఉన్నారు. టీడీపీ ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి మాదిగల ఆత్మీయ సమావేశానికి సుమారు రెండు వేల మంది మాత్రమే హాజరయ్యారు. వీరిలో మాదిగలు కేవలం 1,500 మంది మాత్రమే ఉన్నారు. టీడీపీకి మాదిగలు దూరంగా ఉన్నారనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలని మాదిగలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గంలో దళితుల అభివృద్ధికి కృషిచేయాలేగానీ.. ఈ విధంగా కుల విభజన రాజకీయాలు చేస్తే కలిసికట్టుగా టీడీపీకి, స్వామికి గుణపాఠం చెబుతామని దళితులు స్పష్టం చేస్తున్నారు.

నేడు చెవిరెడ్డి పరిచయ కార్యక్రమం

- ఒంగోలు నగరం, మండలం, కొత్తపట్నం మండలాల వైఎస్సార్ సీపీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలి
- పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థిని ఆదరించాలి
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపు

ఒంగోలు సబర్బన్: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి పరిచయ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఒంగోలు నగరంలోని పాత గుంటూరు రోడ్డులో ఉన్న ఏ-1 ఫంక్షన్ హాలు ఎదురుగా గల ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు నగరంతో పాటు ఒంగోలు రూరల్ మండలం, కొత్తపట్నం మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా హాజరై విజయవంతం చేయాలని బాలినేని పిలుపునిచ్చారు. ఒంగోలు నగర మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, వార్డు మాజీ సభ్యులు, మాజీ వలంటీర్లు, మాజీ సర్పంచులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ మీద అభిమానమున్న ప్రతిఒక్కరూ హాజరుకావాలని బాలినేని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం అందరికీ భోజన సదుపాయం ఉందన్నారు. అందరూ సంతోషంగా హాజరై ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఆదరించాలని బాలినేని కోరారు.

కొత్తపట్నంలో ఉదయం 10 గంటలకు...

కొత్తపట్నం: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి కొత్తపట్నం మండల పరిచయ కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని, మండలంలోని పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ చెరుకూరి వీరరాఘవరావు కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీరరాఘవరావు మాట్లాడారు. కొత్తపట్నం గ్రామంలోని ఒంగోలు వెళ్లే రోడ్డులో మొదటి పెట్రోల్ బంక్ సమీపంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. మండలంలోని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏర్పాట్లు పూర్తి...

వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి పరిచయ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. హాజరయ్యే వారెవరూ ఇబ్బంది పడకుండా టెంట్లు, కటౌట్లు, కుర్చీలు, బల్లలు, ఫ్యాన్లు, మహిళలకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. సుమారు 7 వేల మందికి భోజనం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ చెరుకూరి వీరరాఘవరావు తెలిపారు.

ఇద్దరు బైకు దొంగలు అరెస్ట్

- 10 కేసుల్లో 10 మోటార్ సైకిళ్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) శ్రీధరరావు



స్వాధీనం చేసుకున్న బైక్‌లను పరిశీలిస్తున్న ఏఎస్పీ శ్రీధరరావు, ఒంగోలు డీఎస్పీ, సీఐ, సిబ్బంది

ఒంగోలు సబర్బన్: నగరంలో బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని ఒంగోలు టూటౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) ఎస్వీ శ్రీధరరావు ఆ వివరాలు వెల్లడించారు. బైకు దొంగతనాలకు పాల్పడుతున్న చిలకలూరిపేట పట్టణం పురుషోత్తమపట్నం అడ్డరోడ్డుకు చెంది ప్రస్తుతం కొరిశపాడు మండలం దైవాలరావూరులో నివాసం ఉంటున్న కుంభా గోపీ, ఒంగోలు విజయనగరకాలనీ వడ్డెపాలెంలో నివాసం ఉంటున్న ఉయ్యాల రవిని అరెస్ట్ చేశారు. వీరిద్దరిపై రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్లలో దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు పలు దొంగతనాల కేసులకు సంబంధించి నిఘా పెంచారు. అందులో భాగంగా పది మోటారు సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన వారిని గుర్తించి అరెస్ట్ చేశారు. బైక్‌ల విలువ దాదాపు రూ.5.50 లక్షలు ఉంటుంది. ఇద్దరు నిందితులు ఒంగోలు రైల్వేస్టేషన్ వద్ద ఉండగా, అనుమానించి అరెస్ట్ చేయగా, పది మోటారు సైకిళ్లకు సంబంధించిన అపహరణ కేసులు బయటపడ్డాయి. ఒంగోలు డీఎస్పీ ఎం.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో ఒంగోలు టూటౌన్ సీఐ జగదీష్, ఎస్సై ఏ రఘుపతిరావు, హెచ్‌సీ షేక్ ఖాజువలి, కానిస్టేబుళ్లు వి.శ్రీనివాసులు, ఎస్.లక్ష్మీకాంతారావుతో కూడిన బృందం చాకచక్యంగా కేసులను ఛేదించారు. స్వాధీనం చేసుకున్న బైకుల్లో ఒంగోలు వన్‌టౌన్‌కు చెందినవి 2, ఒంగోలు టూటౌన్‌కు చెందినవి 2, ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌కు చెందినవి 3, జే పంగులూరు పోలీస్‌స్టేషన్‌కు చెందినది ఒకటి, గూడూరు పోలీస్‌స్టేషన్‌కు చెందిన మరొకటి ఉన్నాయి. విలేకరుల సమావేశంలో ఒంగోలు డీఎస్పీ కిషోర్‌బాబు, సీఐ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- కొణిజేడులో పల్లె పల్లెకు సిద్ధం



కొణిజేడులో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని కొణిజేడులో పల్లె పల్లెకు సిద్ధం నిర్వహించారు. తొలుత మంత్రి సురేష్ గ్రామంలోని పోలేరమ్మ ఆలయంలో పూజలు చేసి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్ పేదలకు చేస్తున్న మేలును తట్టుకోలేక కూటమి నేతలు కుట్రలు పన్నుతున్నారన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబుకు మరోసారి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జగనన్న మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి వద్దకే అందుతాయన్నారు.

ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా..

తనను ఆదరిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మంత్రి అన్నారు. ఎమ్మెల్యే స్వామి అవినీతి, అక్రమాలకు మారు పేరన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసింది శూన్యమన్నారు. నీరు-చెట్టు, మరుగుదొడ్ల పథకాలతో కోట్ల రూపాయలను ప్రజాధనాన్ని దోచుకున్నాడని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో స్వామికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకుడు రాచగర్ల పిచ్చయ్యయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, తుమ్మా మస్తాన్ బాబు, ఈదా వెంకటరెడ్డి, బాలినేని బాలకృష్ణారెడ్డి, పమ్మి శేషిరెడ్డి, సర్పంచి గుంజి వెంకయ్య, ఎంపీటీసీ బుర్రా అంకరాజు, గుంజి వెంకటేశ్వర్లు, తాటిపర్తి రాజశేఖర్‌రెడ్డి, బొట్ల రామారావు, వల్లంరెడ్డి రమణారెడ్డి, దావులూరి సునీల్, మల్లవరపు కోటిరెడ్డి, మన్నం వెంకయ్య, సీతారామయ్య, ఆనం సత్యనారాయణరెడ్డి, వాకా బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం

- కలెక్టర్ దినేష్‌కుమార్



ఓటుహక్కు వినియోగించుకోవాలంటూ బ్యానర్‌లో సెల్ఫీ ఇస్తున్న కలెక్టర్

గిద్దలూరు రూరల్: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఓపీలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో పాల్గొని వారికి పోలింగ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పోలింగ్‌లో ఉపయోగించే ఈవీఎంలను పరిశీలించారు. ముందుగా సెయింట్ పాల్స్ బీఈడీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంను ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పరిశీలించారు. గతంలో పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను జిల్లా కేంద్రానికి తరలించేవారని, కానీ ప్రస్తుతం నియోజకవర్గంలోని ఈవీఎంలన్నింటినీ సెయింట్ పాల్స్ ప్రాంగణంలోని స్ట్రాంగ్‌రూంలో కట్టుదిట్టమైన భద్రతల మధ్య ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చేస్తున్నామన్నారు. పోలింగ్ సమయంలో ఓటింగ్ పూర్తయిన తరువాత వారు ఎలా ప్రవర్తించాలి వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి, శిక్షణ అధికారి అర్జున్‌రావు, కమిషనర్ వి.శ్రీనివాసరావు, తహసీల్దార్లు సిద్దార్థ్, పద్మా, మల్లికార్జుననాయుడు, డీటీ భారతీబాయ్, వీఆర్‌ఓలు వైపీ రంగయ్య, అరిగెల వెంకటరామయ్య, అచ్చయ్య, ఈశ్వర్‌రెడ్డి, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

రైలు పట్టాలు జారిపడి వ్యక్తి మృతి



మృతిచెందిన లారీడ్రైవర్

కురిచేడు: రైలు పట్టాలు లారీలో లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పట్టా జారిపడి డ్రైవర్ ఎండీ అనిష్(49) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హాళింపూరు గ్రామానికి చెందిన ఎండీ అనిష్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విజయవాడకు చెందిన గోపి అనే వ్యక్తి ట్రాలీ లారీ తీసుకుని మూడు రోజులుగా పట్టాలు తోలుతున్నాడు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణం సందర్భంగా మండలంలోని దేకనకొండ పంచాయతీ మర్లపాలెం గ్రామం వద్ద రైల్వే ట్రాక్ పనులు పూర్తి కావటంతో మిగిలిన రైలు పట్టాలు లారీకి లోడ్ చేస్తున్నారు. ఈ సమయంలో పట్టాలు జారిపడకుండా పెట్టిన కమ్మీ విరగడంతో లారీ నుంచి రైలు పట్టా జారిపడి అనిష్ నడుముపై పడింది. ప్రమాదంలో గాయపడిన అనిష్‌ను తోటి కార్మికులు మరో లారీలో తరలిస్తుండగా 108 సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం నిమిత్తం దర్శి వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. రెండో లారీ డ్రైవర్ విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

క్రమబద్ధీకరణ ఫైల్స్ వెంటనే పంపండి

ఒంగోలు సెంట్రల్: ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ (రెగ్యులర్) పెండింగ్ ఉంటే సంబంధిత పత్రాలలో ఫైల్స్‌ను వెంటను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపాలని డీఈఓ సుభద్ర తెలిపారు. ప్రతిపాదనలను మండల విద్యాశాఖాధికారి, డిప్యూటీ డీఈఓ కార్యాలయాల ద్వారా ఈ నెల 20వ తేదీలోపు సమర్పించాలని కోరారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

fincare Small Finance Bank IS NOW AU SMALL FINANCE BANK
Great Place To Work Certified

CAREER IN BANKING
WE ARE HIRING FOR Prakasham District
NEED FIELD STAFF FOR RURAL MICRO LOANS (M&F)

CENTER MANAGER (FIELD STAFF)
Qualification: 10th to Any Graduate Age: 18-32 years.
Freshers Welcome CTC + (Additional Fuel Allowance & Incentive as per the client Base as well free Accommodation)

BRANCH MANAGER
Qualification: Any Graduate Age : Below 40 years
Minimum 4+ Years' Experience in MFI CTC best in the industry

WALK IN INTERVIEW
DATE : 17 & 18 .04.2024 | TIME : 10.00 AM TO 04.00 PM
FINCARE SMALL FINANCE BANK

INTERVIEW @ MARKAPUR ON : 17.04.2024
1st Floor,J S Towers,College Road, Above Peter England Show Room, Markapuram, Prakasam District.
Contact : 6303 182 188 /8754 598 303/ 7989 775 597

INTERVIEW @ KANIGIRI ON : 18.04.2024
1st floor GV REDDY Press Colony Street. Ward No.5 Opp.Head Post Office, Kanigiri. Prakasam District.
Contact : 9490 010 163 / 7842 746 461 / 9542 234 678

INTERVIEW @ DARSI ON : 18.04.2024
D.No 4-550 , 1St Floor, Abdul latheef Shopping Complex, 4th Ward , Podili Road, DARSI - 523247
Contact : 9490 010 163 / 7842 746 461 / 9542 234 678

Mail : preetam.v @ fincarebank.com
2 Wheeler and Driving License mandatory
Carry CV, DL, Aadhar and PAN for interview

అనర్హురాలికి అంగన్‌వాడీ పోస్టు



అధికారులకు అర్జీ ఇస్తున్న గ్రామస్తులు



సెంటర్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

- గ్రామస్తుల ఫిర్యాదుతో అధికారుల విచారణ
- గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రమే లేదు
- విస్తుపోయిన విచారణ అధికారులు

వీసీపల్లి: గ్రామంలో అంగన్‌వాడీ పోస్టును అనర్హురాలికి కేటాయించారని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు సోమవారం గ్రామంలో విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని కోదండరామపురానికి ఇటీవల అంగన్‌వాడీ పోస్టు మంజూరైంది. కాగా గ్రామానికి చెందిన ఐశ్వర్యకు నాలుగేళ్ల క్రితం జరుగుమల్లి మండలం యడ్లూరుపాడుకు చెందిన కోటేశ్వరరావుతో వివాహమైంది. ప్రస్తుతం ఐశ్వర్య కందుకూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. అయితే ఐశ్వర్య రెవెన్యూ కార్యాలయంలో మాన్యువల్‌గా రెసిడెన్సీ సర్టిఫికెట్ పొంది...ఆ ధ్రువీకరణ పత్రంతో అంగన్‌వాడీ పోస్టు పొందింది. ప్రస్తుతం ఐశ్వర్యకు కోదండరామపురంలో ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేవు. కానీ రెసిడెన్సీ సర్టిఫికెట్ ఆధారంగా అధికారులు ఆమెను అంగన్‌వాడీ టీచర్‌గా గత నెల 13న పోస్టు కేటాయించారు. అయితే ఐశ్వర్య స్థానికంగా నివాసం ఉండకపోవడంతో గ్రామస్తులు కలెక్టర్‌కు, ఐసీడీఎస్ పీడీకి ఫిర్యాదుచేశారు. దీంతో అధికారులు విచారణకు ఆదేశించారు.

అడ్రస్ లేని అంగన్‌వాడీ కేంద్రం

గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అంగన్‌వాడీ కేంద్రానికి విచారణకు వచ్చిన అధికారులకు విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గ్రామంలో గుర్రంకొండయ్య ఇంట్లో కేంద్రం నిర్వహిస్తున్నట్లు చెప్పడంతో అధికారులు ఆ ఇంటికి వెళ్లారు. అయితే సదరు వ్యక్తి మాత్రం తానెవరికీ అద్దెకు ఇవ్వలేదని చెప్పారు. అయితే అంగన్‌వాడీ కార్యకర్త మాత్రం ఈ ఇల్లే అంగన్‌వాడీ కేంద్రమంటూ బుకాయించింది. అధికారులు విచారణకు వచ్చిన సమయంలో అక్కడ పిల్లలు కానీ, గర్భిణులు కానీ ఎవ్వరూ లేరు. అంగన్‌వాడీ కేంద్రం అని చెప్పుకోవడానికి ఎటువంటి ఆనవాళ్లు లేవు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఎక్కడుందో తెలియక విచారణ అధికారుల గంట పాటు గ్రామం మొత్తం తిరిగారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అధికారులవద్దకు వచ్చి అంగన్‌వాడీ టీచర్ ఐశ్వర్యయ్య స్థానికంగా నివాసం ఉండటం లేదని, గర్భిణులు, చిన్నపిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వడం లేదని విచారణ అధికారులైన కనిగిరి సూపర్‌వైజర్ సుమతి, పునుగోడు, మాచవరం సూపర్‌వైజర్లు మల్లీశ్వరి, ధనలక్ష్మీలకు ఫిర్యాదు చేశారు. ఐశ్వర్యను ఉద్యోగంలో నుంచి తొలగించి స్థానికులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. విచారణ అధికారులు మాట్లాడుతూ విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ఇంటర్ కోచింగ్
■ ఇంటర్ Ist & IInd Yr సప్లిమెంటరీ స్టూడెంట్స్‌కు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ &ఇంగ్లీష్ సబ్జెక్ట్స్‌కు పాస్‌గ్యారంటీ ప్రోగ్రామ్‌తోకోచింగ్. VIPరోడ్ ఒంగోలు. ✆ 96425 03666, 86397 46500. [O-191524]

Real Estate

PLOT FOR SALE
■ గిద్దలూరు RTC Bus Stand వెనుక భాగాన కొమరోలు రోడ్డుకు, ఇండ్లకు దగ్గరలో ఉత్తర ముఖం ప్లాట్లు కలవు. డైరెక్ట్ ఓనర్: 9490763299. [L-806499]

Services

BUSINESS OFFER
■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్‌ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 89208 66865. [T-1252729]

ఆయుర్వేద వైద్యం
■ కరోనా కారణంగా వచ్చిన సైడ్ ఎఫెక్ట్స్‌కి చికిత్స, క్యాన్సర్ పేషెంట్స్‌లో కీమో రేడియో ద్వారా వచ్చిన సైడ్ ఎఫెక్ట్స్, తగ్గించి జీవిత ప్రమాణ కాలం పెంచబడును. స్త్రీ, పురుషులలో సంతాన లేమికి చికిత్స కలదు. పిల్లలలో ఇమ్యూనిటి పవర్‌ను పెంచుటకు స్వర్ణప్రాశ చికిత్స, గుట్కా,పొగత్రాగుట, అల్కాహాల్ త్రాగుట మాన్పించబడును. పైల్స్, ఫిస్టులా షుగరు, బి.పి., గుండె జబ్బులు థైరాయిడ్ అన్నింకి శాశ్వత నివారణ.సంప్ర॥మనోహర ఆయుర్వేదము, డ్వాక్రా బజార్, ఒంగోలు. ✆ 94414 41284. [O-191521]

Wanted

■ ఒంగోలు పట్టణ వివాహిత మహిళలకు (10 మందికి మాత్రమే) ప్రముఖ కంపెనీలో పర్మనెంట్ జాబ్ అవకాశం. Q:డిగ్రీ, A:30సం॥పైన, జీ॥ 17000/-సం॥✆90006 34709, 92471 24530. [O-192128]

■ పల్నాడు ఫర్నీచర్ మాల్ ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్‌మెన్ + డ్రైవర్స్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర॥ ✆ 90305 90855 [O-191525]

■ ఒంగోలులోని ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు జూనియర్ లెక్చరర్స్, సెక్షన్ ఇన్‌చార్జెస్, టెలీకాలర్స్ (Male/Female) కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ఉచిత సౌకర్యం. సంప్ర॥ ✆ 87121 64111 [OA-211]

■ MG బ్రదర్స్ HPCL పెట్రోల్ బంక్ త్రోవగుంట నందు పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 13,000 + అలవెన్స్-1000 ఇవ్వబడును. &అనుభవం గల అకౌంటెంట్ & క్యాషియర్ (Qlf : B.Com,M.Com, ఇంగ్లీష్ నాలెడ్జ్, కంప్యూటర్‌లో Excel నాలెడ్జ్ గలవారు) కావలెను. పెళ్లి అయిన మహిళలకి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 83677 73364, 92467 77722. [NA-6350]

■ RGD Interiors చీరాల ఆకృతి షాపింగ్ మాల్ ఎదురుగా గల షాపు నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. Q: ఏదైనా డిగ్రీ. వెంటనే సంప్ర: 99494 59399 [G-755105]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985193111,9573833520. [M-1233964]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1185033]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, వంట/ఇంటిపనికి, వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 20K. Ph: 8977639662/ 8977639663 [HA-35]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762

క్లుప్తంగా

మేమంతా సిద్ధం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి

బేస్తవారిపేట: నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అత్యున్నత అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు వారు సంపూర్ణ మద్దతు పలికారు. సోమవారం వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా ×జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం× పోస్టర్లను ఏపీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, టీటీడీ బోర్డ్ మెంబర్ సిద్ధవటం యానాదయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నాయీబ్రాహ్మణ సేవా సంఘ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు, నాయకులు ఆదినారాయణ, లోకనాథం, మోక్షగుండం శివ, సత్యనారాయణ, గురుస్వామి పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



ఓటర్లను ఓటు అడుగుతున్న నాయకులు

దొనకొండ: స్థానిక నాలుగు రోడ్ల కూడాలి ఎస్టీ కాలనీలో వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ గొంగటి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. సంక్షేమం చూడండి.. వైఎస్సార్ సీపీకి ఓటు వేయండి.. అంటూ ఓటర్లను కోరారు. దర్శి ఎమెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి మీ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ యద్దనపూడి జాన్‌ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోల్యయ్య, చీర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లోని సమస్యాత్మకమైన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు, కట్టుదిట్టమైన చర్యలపై తహసీల్దార్ పద్మావతి, ఎస్సై నరసింహారావులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వాటర్‌ప్లాంట్ పనిచేయక పోవడంతో హెచ్‌ఎం కర్నాటి తిరుపతిరెడ్డికి సూచనలు ఇచ్చారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

మార్కాపురం టౌన్: పాఠశాలలో చదువుతున్న వినికిడి, మానసిక, దృష్టి, శారీరక ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు డీఈఓ సుభద్ర చెప్పారు. సోమవారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉచిత ఉపకరణాల నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా కోఆర్డినేటర్ రమేష్, ఎంఈఓలు రాందాస్ నాయక్, శ్రీనివాసులు, హెచ్‌ఎం చంద్రశేఖర్ రెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

హోటల్‌లో ఎల్‌ఈడీ టీవీ చోరీ

కంభం: కందులాపురం కూడలిలోని ఓ హోటల్ వెనుక భాగం రంధ్రం చేసి లోపలికి ప్రవేశించిన దొంగలు లోపల ఉన్న 42 ఇంచ్‌ల ఎల్‌ఈడీ టీవీని అపహరించు కెళ్లారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. సోమవారం ఉదయం హోటల్ తెరిచిన యజమాని దొంగలు పడ్డ విషయాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలా దొంగతనం జరగడంతో పక్కన ఉండే దుకాణదారులు, వ్యాపారులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు గస్తీ పెంచాలని స్థానిక వ్యాపారులు కోరుతున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

తాళ్లూరు (ముండ్లమూరు): భారత ఎన్నికల సంఘం ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఏఎస్పీ నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన తూర్పుగంగవరం, శివరామపురాల్లో ఆయన సోమవారం పర్యటించారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఆందోళన చెందకుండా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి ఇబ్బంది కలిగించే విధంగా గొడవలు, ఘర్షణలకు పాల్పడితే అలాంటి వారిపై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, డీఎస్పీ అశోకవర్ధన్‌రెడ్డి, సీఐ ఎస్‌కే షమీముల్లా, ఎస్‌ఐ వైవీ రమణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మీరు గర్వపడేలా పనిచేస్తా

- ప్రజలకు చెవిరెడ్డి భరోసా



గజమాలతో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిలను సన్మానిస్తున్న నాయకులు

బేస్తవారిపేట: అందరికీ అందుబాటులో ఉంటూ మీలో ఒకడిగా, మీ కుటుంబ సభ్యుడిగా, మీరు గర్వపడేలా పనిచేస్తానని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం స్థానిక చిన్న కంభం రోడ్డులోని దాల్ మిల్లులో వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అధ్యక్షతన వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఎంపీ పదివి రాగానే వ్యాపారాలు చేయాలని లేదని, పరిశ్రమలు పెంచుకోవాలనే ఆలోచన లేదని, తనకున్నదంతా రాజశేఖరరెడ్డి కుటుంబం ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడమన్నారు. ఇక్కడే శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుంటున్నానని, గ్రామంలో సర్పంచ్ ఎలా అందుబాటులో ఉంటాడో చెవిరెడ్డి కూడా అలాగే ఉంటాడని స్పష్టం చేశారు. వైఎస్సార్ జిల్లా తర్వాత ప్రేమ ఆప్యాయతలు ఈ ప్రాంతంలో ఉంటాయని, సీఎం జగనన్న మీపై నమ్మకంతో ఇక్కడకు పంపారన్నారు. బాగా చదువుకున్న వ్యక్తిగా ఎక్కడి నుంచి నిధులు తెచ్చుకోవాలో బాగా తెలిసిన వ్యక్తిగా చంద్రగిరి నియోజకవర్గంలో రూ.972 కోట్లతో 5096 అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ప్రకాశం జిల్లాను కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

పార్టీలకు అతీతంగా సేవలు

సీఎం జగనన్న పార్టీలకు అతీతంగా సేవలను అందించారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పశ్చిమ ప్రకాశం అభివృద్ధి కోసం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15 లక్షల మందికి తాగునీరు, 2.5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు వెలిగొండ ప్రాజెక్ట్ పనులు చేపట్టారని పేర్కొన్నారు. పనులు ప్రారంభం కాగానే పొలం రేట్లు పెరిగి రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.

టీడీపీ డ్రామాలు నమ్మకండి

వేసిన వాళ్లకే కండువాలు వేసి పెద్ద ఎత్తున డ్రామాలు ఆడటం టీడీపీ నాయకులకు అలవాటని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. చిన్నచిన్న అభిప్రాయ భేదాలు మన మధ్యలో ఉన్నా పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని కోరారు.

ఘన సన్మానం

ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబులను భారీ గజమాలలతో వైఎస్సార్ సీపీ నాయకులు సన్మానించారు. బేస్తవారిపేట ఎస్‌బీఐ వద్ద నుంచి పూల వర్షం కురిపిస్తూ, తీన్మార్, డీజేలతో వైఎస్సార్ సీపీ శ్రేణులు సభ ప్రాంగణం వద్దకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి. ఈశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ యేలం వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు డి. ఖాజామీయా, గుంటి స్వప్న, మాజీ ఎంపీపీ పి.వెంకటరాజు, మాజీ జెడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

జగనన్నకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో సుపరిపాలన అందించారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం గంగుపల్లి, గుర్రపుశాల, కొలుకుల గ్రామాల్లో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయించేవారని, కనీసం పింఛన్ మంజూరు చేయాలన్న పచ్చకండువాలు కప్పుకోవాల్సిన పరిస్థితి ఉండేదని ఆయన విమర్శించారు. గుర్రపుశాల పంచాయతీ సర్పంచ్ వాడాల పద్మవీరయ్య, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, అభ్యర్థి తాటిపర్తి సోదరుడు సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, నాయకులు ఎస్. వెంకటేశ్వరరెడ్డి, రావూరి సుబ్బారావు, ఏకుల ముసలారెడ్డి, జయరావ్, కె.సుందర్, సింగా ప్రసాద్, జి.కనకారావు, బి.బాలచెన్నయ్య, ఎం.దావీదు నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాలకు గ్రామ వలంటీర్లు 15 మంది సోమవారం రాజీనామా చేశారు. నాగరాజుకుంట గ్రామానికి చెందిన ఏడు మంది, గరిమినపెంట సచివాలయం పరిధిలో నలుగురు, వద్దిమడుగు గ్రామానికి చెందిన ముగ్గురు, గార్లదిన్నె గ్రామానికి చెందిన ఒకరు మొత్తం 15 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓసుగుణమ్మకు అందజేశారు.

మార్కాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 12 మంది గ్రామ వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. చింతగుంట్ల, భూపతిపల్లి, కోలభీమునిపాడుకు చెందిన వలంటీర్లు యం. వీరాంజనేయులు, యం. ఎల్లయ్య, కె. సురేష్, యం. కాశిరెడ్డి, పి. సంధ్యారాణి, యం. మరియదాసు, యం. అనీల్‌కుమార్, వి. రమేష్‌బాబు, యు. అశోక్‌కుమార్, సీహెచ్ రంగయ్య, యు. గాలెయ్య, ఎస్. నారాయణమ్మ రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మార్కాపురం ఎంపీడీఓ తోట చందనకు అందించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని సచివాలయం 2 పరిధిలో విధులు నిర్వహిస్తున్న నలుగురు వలంటీర్లు తమ విధులకు రాజీనామాలు సమర్పించారు. ఇందుకు సంబంధించి ఎంపీడీఓ నాసరరెడ్డి మాట్లాడుతూ వ్యక్తి గత కారణాల రీత్యా తమ విధులకు రాజీనామాలు చేస్తున్నట్లు చెప్పారని ఎంపీడీఓ నాసర రెడ్డి తెలిపారు.

తర్లుపాడు: రాగసముద్రం, కలుజువ్వలపాడు, తుమ్మలచెరువుకు చెందిన 7 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. గత శనివారం తర్లుపాడు, సీతానాగులవరం, గానుగపెంట, చెన్నారెడ్డిపల్లి, కేతగుడిపి సచివాలయాలకు చెందిన 47 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. వలంటీర్ల రాజీనామాలు అందినట్లు, వాటి ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపుతున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు.

జగనన్న దమ్ము, ధైర్యం ప్రజలే

- ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



గిద్దలూరు సమావేశంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్నకు నిజమైన దమ్ము, ధైర్యం ప్రజలేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అధ్యక్షతన పట్టణంలోని ఒంగోలు రోడ్డు హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో సోమవారం రాత్రి నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. తన రాజకీయ జీవితం అంతా వైఎస్ రాజారెడ్డితో మొదలై వైఎస్ఆర్‌తో ప్రయాణిస్తూ ఆయన కుటుంబంలో ఒకడిగా మెలిగానన్నారు. పులివెందులతో పోటీపడే ఏకైక నియోజకవర్గం గిద్దలూరు నియోజకవర్గం అని గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఆరోగ్య సమస్యల కారణంగానే అధినాయకుడు మార్కాపురం నుంచి తనను పోటీ చేయమని ఆదేశించారని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య యాదవ్, ఎంపీపీ కడప లక్ష్మి, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నాయకులు డాక్టర్ భూమా నరసింహారెడ్డి, పూలి రామకృష్ణారెడ్డి, ఓబులరావు యాదవ్, వెంకట రామిరెడ్డి, కావేటి ఈశ్వర్‌నాయుడు, ఆర్యవైశ్య విభాగం నాయకులు గర్రె చిరంజీవి, పర్చూరి నాగేశ్వరరావు, బాదం గోపాల్, గర్రె వెంకట సుబ్బారావు, దేమా శ్రీరాములు యాదవ్, సీఆర్‌ఐ మురళి, నాసరి శ్రీను, పాలుగుళ్ల అనసూయ, బండారు నిర్మలా, బెల్లం రమాదేవి, మైనార్టీ నాయకులు గఫూర్, అబ్దుల్, బాషా, ఏలం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ మృతి

తర్లుపాడు: గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని మీర్జపేటలో చోటుచేసుకుంది. పెరికె జయమ్మ (60) సోమవారం ఉదయం గ్రామస్తులతో కలిసి ఉపాధి పనులకు హాజరైంది. పనిచేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలి కిందపడి మృతి చెందింది. ఏపీఎం, సీసీలు నివాళులర్పించారు.

'అన్నా' ప్రతి అడుగూ మీ కోసమే!



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అన్నా తనయుడు కృష్ణచైతన్య



పోతవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న అనూష



ప్రచారం నిర్వహిస్తున్న అన్నా దుర్గా కుమారి

మార్కాపురం: నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు వేసే ప్రతి అడుగూ ప్రజల అభివృద్ధి కోసమేనని అన్నా రాంబాబును, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని అన్నా రాంబాబు సతీమణి దుర్గా కుమారి ఓటర్లను కోరారు. సోమవారం పట్టణంలోని తేరుబజారు, మెయిన్‌బజారు, అమ్మవారిశాల తదితర ప్రాంతాల్లో పార్టీ మహిళా నేతలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. తమ కుటుంబ సభ్యులకేవరికీ ఎటువంటి వ్యాపారాలు లేవని, సేవా దృక్పథమే పరమావధిగా పని చేస్తున్నామన్నారు. మీ ఆశీస్సులు ఓట్ల రూపంలో అందించాలని కోరారు. తర్లుపాడు జెడ్పీటీసీ వెన్న ఇందిర, కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగులు

పొదిలి రూరల్: నవరత్నాల పథకాలు అమలు ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పతి ఇంటి వెలుగులు నింపారని మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అన్నా అనుషా అన్నారు. పొదిలి నగర పంచాయతీలోని పోతవరంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రచారానికి వచ్చిన అనూషాకు స్థానిక మహిళలు స్వాగతం పలికారు. కుల, మత, పార్టీ భేదం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ కె. నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ సాయిరాజేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, సింగా రెడ్డి, వెంకటేశ్వర్లు, యోసోబు, దోర్నాల వరలక్ష్మమ్మ ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

మార్కాపురం: అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉపాధి మార్గాలు చూపి స్వశక్తితో ఎదిగే విధంగా చేశారన్నారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్‌లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు అంబడిపూడి బాలచెన్నమ్మ, డాక్టర్ కనకదుర్గ, డి. హర్షిత, చిన్న సెక్షావలి, కరిముల్లా, గుంటక వెంకటరెడ్డి, పీవీ నాయుడు, మహిళా నేత కంది ప్రమీలా రెడ్డి, రోజ్ లిడియా, ముర్తుజావలి, నాగెపోగు అనీల్, పుష్పాల యుదుల రాజు, బాబూ, ఏఎంసీ డైరెక్టర్ వేశపోగు రాజు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



ప్రతిజ్ఞ చేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, సాయికుమార్

మార్కాపురం టౌన్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా కోరారు. సోమవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. అధికారులు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఓటు గొప్పతనాన్ని వివరించాలన్నారు. తోటివారిని కూడా పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు తీసుకునివచ్చి ఓటు వేసేలా చూడాలన్నారు. డీఎల్‌డీఓ సాయికుమార్, తహసీల్దార్ రవికుమార్, నోడల్ ఆఫీసర్ షేక్ సుభాని, కమిషనర్ కె. కిరణ్, ఎంఈఓలు రాందాస్‌నాయక్, శ్రీనివాసులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

మార్కాపురం: ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించకుంటే చర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా హెచ్చరించారు. సోమవారం ఎన్నికల నిబంధనలు, ఆయా పార్టీలు పాటించాల్సిన విధానాలపై సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఆయా పార్టీల ప్రతినిధులైన షేక్ మౌలాలి, అందె నాసరయ్య, సుదర్శన్, తాళ్లపల్లి సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

మార్కాపురం: లోక్ సభ ఏపీ శాసనసభ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈనెల 18న జారి చేస్తున్నట్లు మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా సోమవారం తెలిపారు. ఆదేరోజు నుంచి ఈనెల 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 29వ తేదీ సాయంత్రం 3 గంటల వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించినట్లు తెలిపారు. నామినేషన్ల సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల దూరం వరకు 3 వాహనాలను మాత్రమే అనుమతి ఉంటుందని, నామినేషన్లు దాఖలు పరిచే సమయంలో అభ్యర్థితో సహా 5 మందిని మాత్రమే ఆర్‌ఓ కార్యాలయానికి అనుమతిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన నామినేషన్ ఫారం 2బి, అఫిడవిట్ ఫారం 26లో మాత్రమే నామినేషన్ దాఖలు చేయాలన్నారు. అఫిడవిట్‌లో అన్ని కాలమ్స్ భర్తీ చేయాలని, ఎలాంటి ఖాళీలు ఉంచరాదని, నోటరీతో ధృవీకరించి స్టాంప్ డ్యూటీ చెల్లించాలన్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీల అభ్యర్థులు ఒక ప్రతిపాదకునితో, 10 మంది ఇతర ప్రతిపాదకులతో నామినేషన్ దాఖలు చేయాలన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, వేదికపై ఎమ్మెల్యే కేపీ

జగనన్న పాలనకు జై కొడదాం..

- వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

రాచర్ల: రాష్ట్రంలో పేదవాడు అనే పేరు వినిపించకుండా పాలన సాగించడమే లక్ష్యంగా పెట్టుకుని అందరి హృదయాల్లో జననేతగా పేరొందుతున్న జగనన్న పాలనకు మళ్లీ పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రం రాచర్లలో సోమవారం మండలంలోని వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో అద్భుత పాలన అందించగా ప్రస్తుతం ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి–సంక్షేమం వైపు నడిపిస్తూ ఐదేళ్లపాటు తండ్రికి మించిన పాలన అందించారని తెలిపారు. రాష్ట్రంలో మంచి పాలన కోసం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు జరుగుతున్న ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేద్దామని, కార్యకర్తలందరికీ అండగా అంటామని హామీ ఇచ్చారు. ఒంగోలు ప్రాంత ప్రజలకు సేవచేసే భాగ్యం కలిగిందని, ప్రజలకు సేవ చేయడంలో తాను ముందుంటానని స్పష్టం చేశారు. తొలుత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ షేక్ ఖాశింబీ, జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, మండల పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మదిరె నెమలిరెడ్డి, సూర స్వామిరంగారెడ్డి, సూర పాండురంగారెడ్డి, బద్దెటి ప్రవీణ్‌కుమార్, సాదుల పాండురంగారెడ్డి, ఆకవీడు, పాలకవీడు, అనుములపల్లె, కాలువపల్లె, సర్పంచులు తలపాటి దేవదానం, పల్నాటి లతీఫ్, సిరిగిరి రమేష్, మీనిగ నారాయణమ్మ, ఎంపీటీసీలు నందం రవి, సుబ్బారాయుడు, మాజీ సర్పంచ్‌లు సాదుల పాపిరెడ్డి, నెమలిగుండ్లరంగనాయకస్వామి మాజీ చైర్మన్ కన్నసాని చిన్న ఓబులేసు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక



ముస్లింలతో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: బూచేపల్లి కుటుంబం మంచి కుటుంబమని, అందుకే ఆ కుటుంబాన్ని ఆదరించాలనుకుని, తామంతా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్నామని శేషంవారిపాలెం పంచాయతీకి చెందిన ముచ్చు లింగయ్య, ముచ్చు కొండ గురవయ్య, కిష్టం రామయ్య, చెల్లుబోయిన ఒక్కయ్య పేర్కొన్నారు. స్థానిక బూచేపల్లి నివాసంలో టీడీపీకి చెందిన 15కుపైగా కుటుంబాలు ముచ్చు యలమంద, ముచ్చు కొండలు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూచేపల్లి సుబ్బారెడ్డి హయాం నుంచి వారి కుటుంబానికి మంచి దాణగుణం, ఇతరులకు సాయం చేసే మంచి మనసున్న వ్యక్తులు బూచేపల్లి కుటుంబ సభ్యులని చెప్పారు. ఎక్కడా ఒక్క అవినీతి మచ్చకూడా లేని నాయకులుగా ఉన్న వారి వెంట నడవాలని కోరికతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అద్భుతంగా ఉందన్నారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో ఏటి గోపీ, కాసు వెంకటాద్రి, ముచ్చు నాగయ్య, రాచకుంట్ల గురవయ్య, ముచ్చు సుబ్బయ్య, తదితరులున్నారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, సర్పంచ్ జొన్నలగడ్డ కొర్నేలు, పోతం సుబ్బనర్సయ్య, శేషం వెంకటేశ్వర్లు, శేషం లక్ష్మీ నర్సయ్య, ఆంజనేయులు, బక్కయ్య, పోతంశెట్టి నరసింహారావు, ఏటి శ్రీను పాల్గొన్నారు.

దొనకొండ: దొనకొండకు చెందిన టీడీపీ ముస్లింలు 3 కుటుంబాలు సోమవారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. షేక్ జియావుల్లా, షేక్ అసీదుల్లా, షేక్ హబీబుల్లాకు దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీలో ముస్లింలకు గుర్తింపు లేదని వైఎస్సార్ సీపీలోకి చేరినట్లు వారు తెలిపారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, మండల కో ఆప్షన్ షేక్ గఫార్, ఏఎంసీ డైరెక్టర్ షేక్ రసూల్, షేక్ సనావుల్లా (పాపా) పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 100 కుటుంబాలు

మార్కాపురం రూరల్: పెద్దనాగులవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తురకా వెంకటస్వామి నేతృత్వంలో సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకట రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. తురకా ఆంజనేయులు, ఓర్సు పెద్ద శీను, తురకా పెద్ద అంకయ్య, తురకా వెంకట నారాయణ, తురకా ఏడుకొండలు, తురకా బ్రహ్మయ్య, తమ్మిశెట్టి రవి, తురకా సత్యనారాయణ, ఓర్సు శ్రీను, తురకా చిన్న అంకయ్య, దేవండ్ల అంజి, బి. రామయ్య, తురకా గోపి, ఓర్సు అంకయ్య, తురకా శనయ్య, చల్లా తిరుపతయ్య, తిరుపతి వెంకటయ్య, ఓర్సు వెంకటేశ్వర్లు, మద్యాల కొండయ్య, కాలంగి పెద్ద అలూరయ్య, ఓర్సు చిన్న అల్లూరయ్య, పిన్నిక పెద్ద అల్లూరయ్య, వెంకటేశ్వర రెడ్డి వైఎస్సార్ సీపీలో చేరారు. వారు మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఎమ్మెల్యే రాంబాబుకు హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన కుటుంబాలకు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఓర్సు వెంకటేశ్వర్లు (బుల్లి), కొండలు, డీవీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దర్శి: మండలంలోని శామంతపూడి టీడీపీ మాజీ ఎంపీటీసీ అమరా నారాయణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక బూచేపల్లి నివాసంలో నారాయణకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఆదుకునే మంచి గుణం బూచేపల్లి కుటుంబానిదని చెప్పారు. గ్రామ సర్పంచ్ అమరా శ్రీను, మారం శ్రీనివాసరెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank
సింగరాయకొండ బ్రాంచ్
ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101. ఫోన్ నెం.82100 09657
ఇ-మెయిల్ : ubin0805092@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 8(2)/8(6) ప్రకారం)

వీరి నుండి   తేది. 20.03.2024
శ్రీ రాజీవ్ చక్రవర్తి, చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ తరఫున SARFAESI యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద
వీరికి
ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీతలు / తనఖాదారు / హామీదారు :
1) శ్రీ కోడిపర్తి రాము, తండ్రి: కె. కోటయ్య, [illegible] రోడ్డు, ఉలవపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523292.
2) శ్రీ యామర్తి నాగేశ్వర రావు, తండ్రి: వై. వెంకట రామయ్య, [illegible] నగర్, పాత సింగరాయకొండ, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద డిమాండ్ నోటీసు తేది.19.10.2023 న [illegible]
పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, ఈ క్రింది ఆస్తిని 02.02.2024 న స్వాధీన పరచుకోవడమైనది.
[illegible] 30 దినముల తర్వాత [illegible] ఇ-వేలం ద్వారా [illegible]
రిజర్వు ధర : రూ.4,97,000/-
[illegible]
[illegible] 07 [illegible]
[illegible] తేది.19.10.2023 డిమాండ్ నోటీసులో [illegible]

స్థిరాస్తి వివరములు
ప్రకాశం జిల్లా, ఉలవపాడు గ్రామం మరియు మండలం, వార్డు నెం.4, డి.నెం.4-[illegible], సర్వే నెం.43/1 [illegible] 146 చ.గజాలు [illegible] శ్రీ కోడిపర్తి రాము గారికి [illegible] తూర్పు : [illegible] – విస్తీర్ణం 18 అడుగులు, పడమర : [illegible] – విస్తీర్ణం 16 అడుగులు, ఉత్తరం : [illegible] – విస్తీర్ణం 78 అడుగులు, దక్షిణం : [illegible] – విస్తీర్ణం 75 అడుగులు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.4,97,000/-

తేది : 15.04.2024   సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : సింగరాయకొండ   యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్